క్లుప్తంగా

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం

తాడూరు: పారిశుద్ధ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఇన్‌చార్జి ఎంపీడీఓ బ్రహ్మచారి అన్నారు. శుక్రవారం మండలంలోని యాదిరెడ్డిపల్లి, గుంతకోడూరు, అల్లాపూర్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై వివిధ అంశాలపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లోని వీధులను శుభ్రం చేయించారు.

దుర్గామాత మండపం నిర్మాణ పనుల పరిశీలన



కొల్లాపూర్: పట్టణంలోని వరిదేల శమీవృక్షం వద్ద నూతనంగా నిర్మిస్తున్న దుర్గాదేవి మండపం పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యానాగరాజు, కమిషనర్ శ్రీనివాసన్‌లు శుక్రవారం పరిశీలించారు. పనుల ప్రగతిని కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండపం స్లాబ్ నిర్మాణానికి వారు పూజలు చేశారు. దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల వరకు మండపాన్ని సిద్ధం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కౌన్సిలర్లు రహీంపాషా, మేకల శిరీషయాదవ్, శమీవృక్ష కమిటీ నాయకులు రాంచందర్‌రావు, కృష్ణయ్య యాదవ్, కిషోర్ యాదవ్, కిరణ్‌యాదవ్, చేపల రాజు, బోరెల్లి మహేష్, మూర్తియాదవ్, శేఖర్ న్నారు.

గుండె, ఊపిరితిత్తులపై అవగాహన



కోడేరు: మండలంలోని రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గుండె, ఊపిరితిత్తులపై పాఠశాల జీవశాస్త్రం ఉపాధ్యాయులు శ్రీశైలం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె పనిచేసే విధానాన్ని వివరించారు. ఊపిరితిత్తుల ప్రాధాన్యాన్ని తెలిపారు. హెచ్‌ఎం భాస్కర్‌శర్మ, ఉపాధ్యాయులు ఆంజనేయులు, గట్టయ్య, ప్రభాకర్, మహేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోషణ మాసోత్సవాలు



లింగాల: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం 2, 5లలో శుక్రవారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఆహార పదార్థాలు, కూరగాయలు, ఆకుకూరలను ప్రదర్శనగా ఉంచారు. పౌష్టికాహారంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీడీపీఓ దమయంతి, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, గిరిజ, అంగన్‌వాడీ టీచర్లు గీత, వనజ పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ కనబర్చాలి



వెల్దండ: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఇన్‌చార్జి ఎంఈఓ చంద్రుడు, ఎస్‌ఐ కురుమూర్తిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ హైస్కూల్ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. మండలంలోని 14 పాఠశాలలకు చెందిన అండర్14, అండర్–17 విభాగాల్లో బాలబాలికలను వాలీబాల్, ఖోఖో, కబడ్డీ మండల స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అనంతరం ఇన్‌చార్జ్ ఎంఈఓ మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పలత, రవీందర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, పీడీలు సుధాకర్‌రెడ్డి, రవీందర్, విజయ, పీఈటీలు ఆశిష్‌యాదవ్, మంజుల, మమత, శ్రీనివాస్, మల్లేష్ ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఉప్పునుంతల: మండల కేంద్రంలో శుక్రవారం విజయ డైయిరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయ డెయిరీ పీఅండ్‌ఐ జిల్లా ఇన్‌చార్జి జగదీష్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రమేష్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా సి రాజేశ్వర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. అదేవిధంగా కమిటీ డైరెక్టర్లుగా కొత్త కుమార్, అంపటి తిర్పతయ్య, బత్తుల జగన్, దుడ్డు జంగయ్య, గుజ్జుల రీంబాబు, దెంది రాంరెడ్డి, కట్టా గోవర్ధన్‌రెడ్డి, మధనాగుల తిర్పతయ్యలు ఎన్నుకోగా వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఓటరు జాబితా ప్రదర్శన



కల్వకుర్తి మండలం ఎల్లికల్‌లో గ్రామస్తులతో కలిసి ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద 14 వార్డుల ఓటరు జాబితాను ఎంపీడీఓ నాగేందర్ ప్రదర్శించారు. పేరు లేని వారు పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేయాలని కోరారు. కుటుంబ సభ్యులంతా ఒకే వార్డులో ఒకే వరుసలో పేర్లు వచ్చేవిధంగా పొందుపర్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి నాగశేషి, ఏపీఓ మంజుల, రవీందర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం కొన్ని రోజులుగా గ్రామాల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాను రూపొందించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని గ్రామాల సంబంధిత ఓటరు జాబితాను ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ విడుదల చేశారు. పంచాయతీ కార్యాలయాల్లో ఓటరు లిస్టులను కార్యదర్శులు ప్రదర్శించారు. అభ్యంతరాలు ఈ నెల 21లోపు తెలపాలని గ్రామస్తులకు సూచించారు. 29న తుది జాబితా విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డుల వారీగా కార్యదర్శి అభిజిత్‌రెడ్డి ఓటరు లిస్టును విడుదల చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితాను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు విడుదల చేశారు. నోటీస్ బోర్డులో ఉంచారు. తప్పొప్పులకు అవకాశం ఉందని ఎంపీఓ బ్రహ్మచారి తెలిపారు.

పెంట్లవెల్లి: కొత్తగా పొందుపర్చిన ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని ఎంపీడీఓ దేవేందర్ తెలిపారు. పంచాయతీ సెక్రెటరీ అశ్విని, తదితరులు ఉన్నారు.

మన్ననూర్: అమ్రాబాద్ మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటరు జాబితాను ఆయా గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉంచామని ఎంపీడీఓ వెంకటయ్య తెలిపారు. శుక్రవారం ఆయా గ్రామాలకు సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: ఓటరు జాబితాలో మార్పులు చేర్పుల కోసం ఈనెల 17వ తేదీ వరకు అవకాశం ఉందని డీఎల్‌పీఓ వెంకటప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్టూరులో ఓటరు జాబితాను ఆయన విడుదల చేశారు. ఎంపీడీఓ మోహన్ లాల్, ఎంపీఓ నారాయణ, పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఉప్పునుంతల మండలం వెల్టూరులో ..



తాడూరు మండలం పాపగల్‌లో..



చారకొండలో

అక్రమ అరెస్టులకు నిరసనగా ధర్నా



హైదరాబాదు–శ్రీశైలం జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వెల్దండ: బీఆర్‌ఎస్ నాయకుల అక్రమం అరెస్టులను ఖండిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని హైదరాబాదు–శ్రీశైలం జాతీయ రహదారిపై బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకు కనీసం రక్షణ లేకుండా పోయిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కన్నుసన్నల్లో బీఆర్‌ఎస్ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మధుసూదన్‌రెడ్డి, రాములు, నిరంజన్, యాదగిరి, కొండల్‌యాదవ్, ప్రభాకర్, రమేష్‌గౌడు, ప్రసాద్, పిల్లి శ్రీనుము దిరాజ్, ప్రవీణ్, శ్రీను, వెంకటయ్య ఉన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్‌డే

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుప్రజాత పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. సుప్రజాత, ప్రభావతమ్మ, వెంకటేశ్వర్‌రావు, పద్మజ, ఇక్బాల్, శ్రీనివాసులు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



చారకొండ: మండలంలోని జూపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎండీ నజీర్ కుటుంబాన్ని శుక్రవారం సత్య హరిచంద్ర ఫౌండేషన్ చైర్మన్ రాములు యాదవ్ పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. గ్రామస్తులు సిరాజ్, ప్రశాంత్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

వెల్దండ: మండలంలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన సీతాతారమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పోలే అశోక్ కుటుంబ సభ్యులకు రూ.3వేల ఆర్థికసాయం అందజేశారు.

సమావేశాలు విజయవంతం చేయండి

అచ్చంపేట రూరల్: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధురలో ఈ నెల 28 నుంచి 30 వరకు నిర్వహించే ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి కాలూరి శ్రీను, కౌన్సిల్ సభ్యులు దూమర్ల భాస్కర్ కోరారు. పట్టణంలో శుక్రవారం వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులు, బాధ్యతలు అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు.

కాల్వలో షీల్టు తొలగింపు



పాన్‌గల్: మండలంలోని వివిధ గ్రామాల గుండా ప్రవహిస్తున్న కేఎల్‌ఐ కాల్వలో పేరుకపోయిన షీల్టు తొలగింపు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కాల్వలో షీల్టు పేరుకుపోవడంతో చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని, మరికొన్ని గ్రామాల్లో కాల్వలపై నీరు ఎక్కిపారుతుందనే విషయాలను స్థానిక రైతులు, కాంగ్రెస్ నాయకులు మంత్రి జూపల్లి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సాగునీటి కాల్వల్లో షిల్ట్‌ను వేగంగా తొలగించాలని సాగునీటి అధికారులను ఆదేశించడంతో పనులు ప్రారంభించారు.

దరఖాస్తుల పరిశీలన



వెల్దండ: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్‌కు కేర్ టేకర్, వంట మనిషికి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేర్ టేకర్ ఒక పోస్టుకు 13మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 7 మంది, వంట మనిషి పోస్టుకు 5 మంది దరఖాస్తు చేసుకోగా నలుగురు హాజరయ్యారు. అధికారులు వారి సర్టిఫికెట్లను పరిశీలించారు. ఎంపికైన వారికి ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీను, ప్రిన్సిపాల్ పుష్పలత, తదితరులు ఉన్నారు.

మోడల్ స్కూల్ టీచర్లను బదిలీ చేయాలి

వెల్దండ: రాష్ట్రంలోని మోడల్ స్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ప్రభుత్వం వెంటనే బదిలీలు చేపట్టాలని మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి రాధాకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు విడుదల చేసినప్పటికి కొంత మంది హైకోర్టుకు వెళ్లారని గుర్తుచేశారు. దీంతో 12 ఏళ్లుగా బదిలీలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలకు హైకోర్టు గ్రీన్ ఇచ్చిందని ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం బదిలీలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

వివాహిత అదృశ్యం

ఊర్కొండ: వివాహిత అదృశ్యమైన ఘటన మండలంలోని రేవల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ వీరబాబు వివరాల ప్రకారం మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన సుహాసిని భర్త శివశంకర్లు హైదరాబాదులో పనిచేస్తూ జీవిస్తున్నారు. సంవత్సరం నుంచి కల్లు తాగి సుహాసిని పిచ్చిపిచ్చిగా ప్రవర్తించడంతో మూడు నెలల కిందట గ్రామానికి తీసుకొచ్చారు. గత 22న ఇంట్లో చెప్పకుండా బయటకి వెళ్లింది. ఎంతకి తిరిగి రాకపోవడంతో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో భర్త శివశంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఎస్‌ఐ తెలిపారు.

సీతారాం ఏచూరి ఆశయాలు కొనసాగిస్తాం



తెలకపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు



తాడూరులో..

నాగర్‌కర్నూల్‌రూరల్: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలు సాధిస్తామని ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శి తారాసింగ్ అన్నారు. స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీతారం ఏచూరి మరణం కమ్యూనిస్టులకు తీరనిలోటన్నారు. అంచెలంచెలుగా ఎదిగా ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రాజేశ్, అభిరాం, కిరణ్, జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: మండలంలోని సింగారంలో సీపీఎం నాయకులు ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. గ్రామ కార్యదర్శి బక్కయ్య, మండల కార్యదర్శి మల్లేష్, చిన్నయ్య, ఆంజనేయ, శ్రీనునాయక్, జల్లయ్య, అంతయ్య, బాల్ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: ఏచూరి జీవితం అందరికి ఆదర్శమని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గోపస్ లక్ష్మణ్, సీపీఐ మండల కార్యదర్శి వేణెపల్లి రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించి మాట్లాడారు. ఏచూరి అడుగు జాడల్లో నేటి యువతరం నడవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు విజయ్‌గౌడ్, నందిపేట భాస్కర్, రామకృష్ణ, జగదీశ్, ఉస్సేన్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

బల్మూర్: ఏచూరి అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ మండల కార్యదర్శి శంకర్‌నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మౌనం పాటించారు. లాల్‌అహ్మద్, ఆంజనేయులు, సలీం, రామచంద్రయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంలో సీపీఎం మండల కార్యదర్శి కాశన్న సీతారాం ఏచూరికి జోహార్లు అర్పించారు. సీపీఎం, డీహెచ్‌పీఎస్ నాయకులు భరత్, కాశన్న, వెంకటస్వామి, రామన్‌గౌడ్, శ్యాంసుందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని గ్రంథాలయం దగ్గర సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హనుమంతు, ఎల్లగౌడ్, తిమ్మస్వామి, లక్ష్మన్, కృష్ణ, దేవరాజు, సరస్వతి, చిట్టెమ్మలు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

పెద్దకొత్తపల్లి: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మండలంలోని మరికల్‌కు చెందిన బీరం విజయమ్మ రూ. 60 వేలు, పల్లపు మల్లయ్య రూ.13,500 మంజూరయ్యాయి. ఈ మేరకు శుక్రవారం మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అదేవిధంగా గ్రామంలో ఏర్పాటు చేసిన 9 వినాయక మండప నిర్వాహకులకు రూ.5వేల చొప్పున అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కావలి పెద్ద లింగయ్యకు రూ. 5వేలు ఆర్థికసాయం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవికుమార్, ఈశ్వర్, శ్రీరాములు, నరేంద్రాచారి, నబీబ్, వెంకటస్వామి పాల్గొన్నారు.

తహసీల్దార్లుగా బాధ్యతల స్వీకరణ





పెద్దకొత్తపల్లి, లింగాలలో బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్లు మోహన్, పాండునాయక్

పెద్దకొత్తపల్లి/అమ్రాబాద్/లింగాల: పెద్దకొత్తపల్లి తహసీల్దార్‌గా జేకే మోహన్, పదర మండల తహసీల్దార్‌గా సురేష్, లింగాల మండల తహసీల్దార్‌గా ఆంగోతు పాండునాయక్‌లు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.

కేసు నమోదు

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్‌లో కాయితి జయంత్‌రెడ్డిపై అదే గ్రామానికి చెందిన ఎనుముల శ్రీకాంత్‌రెడ్డి గురువారం వ్యవసాయ పొలం వద్ద దాడిచేసి గాయపర్చాడు. శుక్రవారం బాధితుడి ఫిర్యాదు మేరకు శ్రీకాంత్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కురుమూర్తి తెలిపారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు



రికార్డులు తనిఖీ చేస్తున్న జెడ్పీ సీఈఓ గోపాల్‌నాయక్

తాడూరు: అధికారులు బాధ్యతతో పనిచేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి జెడ్పీ సీఈఓ గోపాల్ నాయక్ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కంప్యూటర్ ఆపరేటర్లకు ఓటర్ల జాబితా సవరణ, పబ్లికేషన్ సక్రమంగా ఉండాలని సూచించారు. అధికారులు హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం మండలంలోని యాదిరెడ్డిపల్లి కాలనీలో ఉన్నత చదువుల నిమిత్తం రుణం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థి ఇంటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పురాతన ఆలయంలో పూజలు



మన్ననూర్: కాకతీయుల కాలం నాటి చరిత్ర కలిగిన వేణుగోపాల స్వామి ఆలయం ఆవరణలో అమ్రాబాద్ మండలం మాజీ జెడ్పీటీసీ, సీబీఎం ట్రస్టు చైర్మన్ డాక్టర్ అనురాధ సొంత ఖర్చులతో విద్యుత్ దీపాలను ఏర్పాట్లు చేయించారు. శుక్రవారం ఆలయాన్ని సందర్శించారు. విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సంబు శోభ, సరస్వతి, జయమ్మ, పద్మజ, సుమతి, ప్రభావతమ్మ, మంజుల, సాలమ్మ, దీపిక, శివలీల, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: వివిధ పాఠశాలల్లో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జక్క రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన 4 పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అదే విధంగా 317 జీఓ ద్వార బాధితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఎస్వీ రాజు, సంతోషమ్మ, వెంకన్నగౌడ్, రేవతి, శైలజ, అయేష, కృష్ణయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల దాతకు సన్మానం



పాన్‌గల్: మండలంలోని మాందాపూర్, బుసిరెడ్డిపల్లి రహదారిపై 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్న బుసిరెడ్డిపల్లి నివాసి సాంబశివుడును శుక్రవారం ఎస్‌ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల అవశ్యకతపై అవగాహన కల్పించగా వెంటనే స్పందించిన హోటల్ నిర్వాహకుడు సాంబశివుడు రూ.40 వేలతో 8 కెమెరాలను ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

కుక్కల దాడిలో 12 గొర్రెలు మృత్యువాత



లింగాల: మండలంలోని మానాజీపేటలో వీధి కుక్కల దాడిలో 12 గొర్రెలు మృత్యువాత చెందిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మాడెం స్వామియాదవ్ గొర్రెలను పాకలో ఉంచాడు. అర్ధరాత్రి తర్వాత వీధి కుక్కలు గొర్రెలపై దాడి చేసి 12 గొర్రెలను చంపివేశాయి. మృతి చెందిన గొర్రెల విలువ రూ.1.20 లక్షల వరకు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

నాగర్‌కర్నూల్ క్రైం: మండలంలోని ఎండబెట్ల గ్రామానికి చెందిన ధర్మయ్య శుక్రవారం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. కేసరి సముద్రం చెరువులో బోటింగ్ ప్రాక్టిస్తు చేస్తున్న ఫైర్ సిబ్బంది అతడిని గమనించి వెంటనే అక్కడికి చేరుకుని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఫైర్ సిబ్బంది కుర్మయ్య, రంగయ్య, నగేష్‌ను పలువురు అభినందించారు.

విద్యార్థుల ఔదార్యం



పెంట్లవెల్లి: మండలంలోని మల్లేశ్వరం పాఠశాలలో చదువుతున్న చిన్నారి విద్యార్థులు ఔదర్యం చాటుకున్నారు. వరద బాధితుల కోసం గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో తిరిగి రూ.3750 విరాళాలు సేకరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ఖాతాకు డబ్బులను పంపించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు.

హిందీ భాషపై అవగాహన అవసరం

లింగాల: హిందీ భాషపై అవగాహన అవసరమని జీహెచ్‌ఎం బషీర్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హిందీ దివస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు ఏర్పాటు చేశారు. జాతీయ భాష హిందీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పూజలు, అన్నదానాలు



కల్వకుర్తిలో వినాయకుడికి పూజలు చేస్తున్న జడ్జీలు శ్రీదేవి, కావ్య

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఏడో రోజు శుక్రవారం వినాయక మండపాల్లో భక్తులు పూజలు చేశారు. తెలకపల్లి మండల కేంద్రంలో అన్నదానం చేశారు. కల్వకుర్తి పట్టణంలోని కోర్టు ఎదుట ఏర్పాటు చేసిన వినాయకుడికి కల్వకుర్తి సీనియర్, జూనియర్ సివిల్ కోర్టు జడ్జీలు శ్రీదేవి, కావ్యలు పూజలు నిర్వహించారు. విద్యానగర్ కాలనీలో మాజీ ఎంపీటీసీ కల్మిచర్ల గోపాల్ హాజరయ్యారు. మన్ననూర్‌లో హిందూవాహిని, గౌరి శంకర్ కాలనీ, వేణుగోపాల స్వామి ఆవరణ, ముదిరాజ్, ఉమామహేశ్వర కాలనీ జంగాలకాలనీ, అంబేడ్కర్ కాలనీ, లింగమయ్య కాలనీలలో ప్రతిష్ఠించిన వినాయకుల మండపాల వద్ద యువకులు, చిన్నారులు సందడి చేశారు. దోమలపెంటలో కటకం రాములమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.



మన్ననూరులో..



దోమలపెంటలో..